భారత్-సరళీకృత వ్యవస్థలో అభివృద్ధి ప్రణాళిక

పంచవర్ష ప్రణాళికలను సంప్రదాయ రీతిలో రూపొందించినప్పటికీ... ఆర్థిక వనరుల పంపిణీలో అవి కీలకమైన పాత్ర పోషిస్తున్నాయి. ఆర్థిక వ్యవస్థ భవిష్యత్తు కోసం నిర్ణయించే విధి విధానాల్లో ప్రణాళికా ప్రక్రియ ఇంకా ప్రముఖ పాత్ర వహిస్తూనే ఉంది. స్వేచ్ఛాపూరిత మార్కెట్ వనరుల పంపిణీ సమర్థంగా చేపట్టకుంటే మార్కెట్ వైఫల్యానికి దారి తీస్తుంది.

స్వాతంత్ర్యానంతరం ప్రణాళికాబద్ధ అభివృద్ధికి జరిగిన కృషి భారత దేశం అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దు కోవడానికి దోహదపడింది. ప్రణాళికా అనుభవాలను రెండు దశలుగా విభజించ వచ్చు. 1947-91 మధ్య కాలంలో భారత ఆర్థిక విధానం అభివృద్ధి ప్రణాళిక కేంద్ర బిందువుగా సాగితే, 1991 తర్వాత సరళీకృత విధా నాల నేపథ్యంలో.. ఆర్థిక వ్యవస్థలో ప్రణాళికా ప్రాధాన్యం తగ్గుతూ వచ్చింది.

1947-91 మధ్య కేంద్రీకృత ధోరణులు ఎక్కువగా ఉండటం, ఆర్థిక వృద్ధి ఒడిదుడుకులు, ఆర్థిక వ్యవస్థపై ప్రభుత్వ నియంత్రణ లాంటివి ఆర్థిక వ్యవస్థ లక్షణాలుగా ఉండేవి. సంఘటిత ఆర్థిక కార్యక లాపాలు ప్రభుత్వరంగ యూనిట్లలో కేంద్రీకృ తమయ్యాయి. 1991 లో ప్రవేశపెట్టిన నూతన ఆర్థిక విధానం ప్రైవేటీకరణకు పెద్దపీట వేసింది. ప్రైవేటు రంగంలో సంఘటిత ఆర్థిక కార్యకలాపాల వాటా క్రమంగా పెరిగింది. అవస్థాపనా రంగం, విత్త రంగంలో ప్రభుత్వ విధానాన్ని సరళీకృతం చేసి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, బహుళజాతి సంస్థలను ఆకర్షిం చడం లాంటి మార్పులు చేపట్టారు. సాధారణంగా 1991 తర్వాత వస్తువుల స్వేచ్ఛాపూర్వక కదలిక, ప్రజలు, మూలధనం విషయంలో తక్కువ నియంత్రణకు గురయ్యారని చెప్పొచ్చు. అభి వృద్ధి చెందిన దేశాల నుంచి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, నాలెడ్జ్ ఎకానమీ రంగాల్లో జరిగిన అవుట్ సోర్సింగ్ భారతదేశ జాతీ యాదాయంలో సేవారంగం వాటా త్వరితగతిన పెరగడానికి కారణమైంది.

స్థిరమైన ఆర్థికవృద్ధి దేశ ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పిం చగలదు. 'వనరుల పునఃపంపిణీ జరగకపోయినప్పటికీ సమాజ శ్రేయస్సు పెంపుదలకు వృద్ధి చాలా సులభమైన మార్గం' అని ఆడమ్ స్మిత్ అభిప్రాయపడ్డారు. సామర్థ్యం, ఉత్పాదకత పెంపుదలకు అవస రమయ్యే మూలధన ప్రక్రియను వేగవంతం చేయడానికి ఆర్థిక వృద్ధి ఒక ముఖ్య కారకంగా ఉపయోగపడగలదని సాలో అభిప్రాయం. వనరుల పంపిణీ అభిలషణీయంగా జరగాలంటే మార్కెట్ వ్యవస్థ సరైనదని కొంతమంది ఆర్థికవేత్తల అభిప్రాయం. 'మానవ వనరుల పెంపుదలకు వనరుల పంపిణీ సాంఘిక అవసరాలను తీర్చే విధంగా ఉండాలని' కార్ల్‌మార్క్స్, ఏంజెల్‌లు అభిప్రాయ పడ్డారు. పెట్టుబడి దారీ ఆర్థిక వ్యవస్థలలో అసమానతలు అనేవి సహజత్వాన్ని సంతరిం చుకోగా, సామ్యవాద ఆర్థిక వ్యవస్థలలో వీటిని రూపుమాపడానికి పెద్ద ఎత్తున కృషి సాగుతోంది.

పెట్టుబడిదారులు తక్కువ ఉత్పాదక వనరులకు తక్కువ ప్రతి ఫలం చెల్లించడాన్ని సరైన చర్యగా ఏ విధంగా భావిస్తారో, సామ్య వాద వ్యవస్థలో సాంఘిక సమానత్వం సాధించడానికి హెచ్చు ఉత్పా దక వర్గాలను ప్రోత్సహించే చర్యలు కనిపించవు. దీన్నిబట్టి పెట్టుబడి దారీ, సామ్యవాద ఆర్థిక వ్యవస్థలు రెండూ సమానంగా అసమానత లను ప్రేరేపిస్తున్నాయని భావించ వచ్చు. అభివృద్ధి ప్రణాళిక కొన్ని ప్రత్యేక వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం రాజకీయ ఒత్తిడుల కారణం గా రూపొందవచ్చు. కానీ అన్నివేళలా ఇలా రూపొందించకపోవచ్చు.

లాభాపేక్షతో సొంత ప్రయోజనాల కోసం చేపట్టే కొన్ని కార్యక్ర మాల వల్ల కాలుష్యం పెరిగి పర్యావరణ క్షీణత జరిగి మొత్తం సమాజ శ్రేయస్సు దెబ్బ తినవచ్చు.ఇలాంటి స్థితిలో అభివృద్ధి ప్రణాళిక ముఖ్య ధ్యేయం 'పరిపోషిత వికాసాభివృద్ధి'. మార్కెట్‌లో సరైన సమాచారం లేనపుడు, ఏకస్వామ్యం, పరిమితస్వామ్యం లాంటి అసంపూర్ణ మార్కె ట్ స్థితిలోను, పబ్లిక్ వస్తువుల విషయంలోను, మార్కెట్‌లో అసంపూర్ణ తలు ఏర్పడి నపుడు మార్కెట్ వైఫల్యం చెందవచ్చు. ఇలాంటి పరిస్థితి లో రాజకీయ ఉద్దేశాలతో కాకుండా రూపొందిన ప్రణాళికే ఆర్థిక వ్యవస్థను పూర్తిగా పరిపోషిత వికాసాభివృద్ధి దిశగా నడిపించ గలదు.

పర్యావరణ క్షీణత :

ఆర్థికవృద్ధి పెరుగుదలకు ప్రత్యేకంగా తయారీ ఉత్పత్తుల కార్యకలా పాలు విస్తరించాల్సి ఉంటుంది. దీనివల్ల పర్యావరణ కాలుష్యం పెరు గుతుంది. గాలి, నీరు, వాతావరణ కాలుష్యం వల్ల దీర్ఘకాలంలో ఉత్పాదకత తగ్గి ప్రజల ఆరోగ్యంపై దుష్ఫలితాలు ఎదురవుతాయి. ఇలాంటపుడు వైద్య రంగంలో ప్రభుత్వ వ్యయం పెరగడంతో ఇతర ఉత్పాదక రంగాలకు నిధుల కొరత ఏర్పడుతుంది. ఫలితంగా మూల ధన ప్రక్రియ తగ్గి ఆర్థిక వృద్ధి క్షీణిస్తుంది. పర్యావరణ సమస్యలకు మార్కెట్ అసమతౌల్యం ముఖ్య కారణం. పర్యావరణానికి హాని చేసే కొన్ని వస్తువుల వినియోగంపై ఎలాంటి ఆంక్షలు లేనందువల్ల అవి విచక్షణా రహితంగా వాడకంలో ఉంటూ కీడు చేస్తున్నాయి. ప్రభుత్వం చట్టాలను రూపొందించి, కాలుష్య నియంత్రణ బోర్డులు రూపొందిం చిన పథకాల అమలులో లోపాలను సరిదిద్ది, రాజకీయ జోక్యం తగ్గించే ప్రయత్నం చేస్తే పర్యావరణ క్షీణతను అరికట్టవచ్చు.

☞ దీర్ఘకాలంలో మానవ మూలధన అభివృద్ధి, వారి సామర్థ్యానికి అనుగుణంగా మానవ వనరుల సమర్థ పంపిణీ 'పరిపోషిత

వికాసాభివృద్ధి' సాధనకు అవసరమైన అంశాలు. మానవాభివృద్ధిలో భాగంగా ప్రణాళికా ప్రక్రియ లో విద్యారంగానికి ప్రాధాన్యమివ్వాలి.

☞ 2007 మానవాభివృద్ధి నివేదిక ప్రకారం 2002-05 మధ్య కాలంలో మొత్తం ప్రభుత్వ వ్యయంలో విద్యారంగంపై చేసిన వ్యయం ఐస్‌లాండ్, నార్వేలలో 16.6 శాతం కాగా, అమెరికాలో 15.3 శాతం. భారతదేశంలో 10.7 శాతం.

☞ అభివృద్ధి చెందిన దేశాలు ప్రజారోగ్యంపై ప్రభుత్వ వ్యయం అధికమవుతుండగా, చైనా, భారత్ లాంటి దేశాల్లో ప్రభుత్వ వ్యయం తగ్గి ప్రైవేటు వ్యయం పెరుగుతోంది.

☞ 2007 మానవాభివృద్ధి నివేదిక ప్రకారం 2004లో ఐస్‌లాండ్, నార్వేలో ప్రైవేటు వ్యయం జీడీపీలో 1.6 శాతం కాగా, జపాన్‌లో 1.5 శాతం, చైనాలో 2.9 శాతం, ఇండియా లో 4.1 శాతం.

సమర్థమైన న్యాయ వ్యవస్థ :

న్యాయ సూత్రాలకు ప్రాధాన్యతనివ్వటమనేది సమర్థతతో కూడుకున్న వ్యవస్థ లక్షణంపై ఆధారపడి ఉంటుంది. ఎలాంటి వివక్ష లేకుండా న్యాయాన్ని ఆర్థిక వ్యవస్థ అందించాలి. న్యాయ వ్యవస్థ, శాంతి భద్రతల అమలుకు సరిపోయినంత వనరుల సమీకరణ దీనికి అవసరం. వ్యక్తిగత సంపద హక్కులకు సరైన రక్షణ కల్పించలేని ఏ ఆర్థిక వ్యవస్థ సౌభాగ్యాన్ని దీర్ఘకాలంలో సాధించలేదు. శాంతి భద్రతల్ని పర్యవేక్షించే యంత్రాంగం సరిగా విధులు నిర్వర్తించలేని ఆర్థిక వ్యవస్థలో వాణిజ్యానికి సంబంధించి లావాదేవీల వ్యయంలో విలువైన వనరులను పరిరక్షించుకోవడం సాధ్యం కాదు. ప్రణాళికా వ్యవస్థ ముఖ్య ధ్యేయం లా అండ్ ఆర్డర్‌ను నిజాయితీగా, వేగంగా నిర్వర్తిం చడం. న్యాయాన్ని పూర్తిగా విస్మరించడం కంటే న్యాయాన్ని అందించడంలో ఆలస్యాన్ని సమ్మతించవచ్చు.

అభివృద్ధి ప్రణాళికా ప్రక్రియలో ప్రాధాన్యతా రంగాలు :

ప్రస్తుత కాలంలో ప్రణాళికా ప్రక్రియ రూపకల్పన ఎక్కువగా రాష్ట్రాల స్థాయిలో జరుగుతున్నప్పటికీ.. వీటి అమలు కోసం రాష్ట్రాలు ఎక్కువగా కేంద్ర వనరులపై ఆధారపడుతున్నాయి. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకిచ్చిన కేంద్ర సహాయం మొత్తం వ్యయంలో 1990-91లో 41.27 శాతం నుంచి 2007- 08లో 24.46 శాతానికి తగ్గింది. ప్రణాళిక అవసరాలకు రాష్ట్రాలు తమ సొంత వనరులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రణాళికా వ్యయం ద్వారా ప్రాంతీయ అసమానతలు తొలగించడానికి ప్రాధాన్యతనివ్వాలి. 2005-06లో తలసరి వ్యయం అధిక జనాభాతో కూడుకున్న పేద రాష్ట్రాలు.. పశ్చిమబెంగాల్, బీహార్, ఉత్తరప్రదేశ్, ఒరిస్సాలలో వరుసగా రూ. 752, రూ. 571, రూ. 818, రూ. 817. దీనికి విరుద్ధంగా తలసరి వ్యయం పంజాబ్‌లో రూ. 1,462, గుజరాత్‌లో రూ. 2,174, కర్ణాటకలో రూ. 2,437, ఉత్తరాఖండ్‌లో రూ.3,222, గోవాలో రూ.7,626 కాగా ఆంధ్ర ప్రదేశ్ లో రూ. 1,787. కేంద్ర, రాష్ట్రాల మధ్య ప్రణాళికా ప్రక్రియను వేరు చేసి Federal structure వైపు పయనించడానికి కృషి చేయాలి. రాష్ట్రాలు ప్రత్యేకంగా ఆదాయపన్ను, కార్పొరేషన్ పన్ను విధించే అవకాశాన్ని పరిశీలించాలి. ప్రణాళికా బాధ్యతలను లభ్యమయ్యే అదనపు వనరుల సహాయంతో రాష్ట్రాలే చేపట్టే అవకాశాలు పరిశీలించాలి.

నిరక్షరాస్యత :

వయోజనులలో నిరక్షరాస్యత 40 శాతానికి దగ్గరగా ఉంది. రువాండా, malawi దేశాలలో వయోజన అక్షరాస్యత మన దేశం కన్నా ఎక్కువ. దేశ జనాభాలో 264 మిలియన్లు 0-14 వయో వర్గానికి చెందినవారు. వీరిని అనుత్పాదక వినియోగ దారులుగా పరిగణించవచ్చు. ఉపాధి సంబంధిత విద్యా అవకాశాలు మన దేశంలో తక్కువ. ఆరోగ్య సంరక్షణకు సంబం ధించి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకున్నప్పటికి అంటు వ్యాధులు, దీర్ఘకాలిక ఆరోగ్యం సంరక్షణ అవసరాలు తీర్చడంలో ప్రభుత్వం విఫలమైంది. ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రాలలో మందులు, వైద్య సిబ్బంది తగినంతగా లేకపోవడం, రిఫరల్ సర్వీసులు లభ్యం కాకపోవడం ప్రస్ఫుటంగా కనిపి స్తుంది. విద్య, ఆరోగ్య రంగాలలో ప్రభుత్వ రంగ పెట్టుబడులు పెంచడం ద్వారా మానవ నాణ్యత పెరిగి అధిక ఉత్పాదకత సాధ్యమయ్యే అవకాశం ఉంది.

ఇవీ సూచనలు :

☞ భూమి ఉత్పాదకత పెంచడం ద్వారా ఆహార భద్రతా కల్పించడంపై ప్రణాళిక శ్రద్ధ వహించాలి.

☞ గ్రామీణ రోడ్లను అభివృద్ధి పరచడం ద్వారా మారుమూల గ్రామాలను సైతం వాణిజ్య కేంద్రాలకు connect చేయాలి. ఆహార ఉత్పత్తుల నిల్వకు సరిపోయిన storage సౌకర్యాలు పెంపొందించాలి.

☞ ఎక్కువ ఉపాధి అవకాశాలు పెంపొందిస్తూ వ్యవసాయ ఉత్పత్తులకు ఎక్కువ మార్కెట్ ధరలు కల్పించడానికి వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించాలి.

☞ పారిశ్రామికీకరణ ధ్యేయంతో ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక ఆర్థిక మండళ్ల తరహాలో ప్రత్యేక ఆగ్రో-ప్రాసెసింగ్ జోన్‌లను ముఖ్య వ్యవసాయ ప్రాంతాల దగ్గరలో ఏర్పాటు చేయాలి. ఈ జోన్‌లలో ఏర్పాటయ్యే యూనిట్లకు పన్నుల ప్రోత్సాహకాలనివ్వాలి.

☞ కాలుష్యాన్ని నివారిస్తూ, పెట్రోలియం ఆధారిత ఆధునిక ఎరువులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి organic farming ప్రోత్సహించడానికి చర్యలు తీసుకోవాలి.

☞ సంక్షోభం ఎదుర్కొంటున్న విత్త రంగాన్ని సరిదిద్దడానికి రఘురామ్ రాజన్ కమిటీ సిఫార్సులను అమలుపరచాలి. సాంకేతిక పరిజ్ఞానం పెంపుదల, నవకల్పనలు, ఉద్యమిత్వ పెంపునకు ప్రాధాన్యమివ్వాలి.

☞ ఆర్థికాభివృద్ధి దేశంలో కొన్ని నగరాల చుట్టుపక్కల మాత్రమే చోటు చేసుకోగా ఎక్కువ ప్రాంతాలు

ఆధునిక అభివృద్ధికి నోచుకోలేకపోయాయి. ఆయా ప్రాంతాలలో మౌలిక సౌకర్యాల మెరుగుదలకు ప్రణాళిక ప్రాధాన్యమివ్వాలి. శక్తి సంక్షోభ నివారణకు ధరల విధానం, బాధ్యతాయుతమైన శక్తి వినియోగానికి ప్రాధాన్యమివ్వాలి. విద్యుత్ చౌర్యం, ట్రాన్స్‌మిషన్ నష్టాల తగ్గుదలకు చర్యలు తీసుకోవాలి.

అబ్జెక్టివ్ క్వశ్చన్స్

- అభివృద్ధి ప్రక్రియ మానవుల భౌతిక అవసరాలతో పాటు సాంఘిక స్థితిగతులను మెరుగుపరుస్తుందని చెప్పింది?
  - యూఎన్ఓ
- పర్యావరణ సేవల వ్యయాలను ఎలా భావించవచ్చు?
  - అవకాశ వ్యయాలు
- ఉత్పత్తి మార్కెట్ల విస్తరణ ద్వారా సంపద వృద్ధికి ప్రాధాన్యమిచ్చింది?
  - సంప్రదాయవాదులు
- మార్కెట్‌లో అసంపూర్ణతలు దేనికి దారి తీస్తాయి?
  - మార్కెట్ వైఫల్యం
- భారతదేశంలో అతిపెద్ద నగరాలైన ముంబయి, ఢిల్లీ, కోల్‌కతాల్లో జనాభా?
  - 53 మిలియన్లు
- 2002, 2007 మధ్య కాలంలో వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ప్రారంభించిన ఆరోగ్య బీమా పథకాలు మొత్తం?
  - 11
- సంఘటిత తయారీ రంగంలో కాంట్రాక్ట్ శ్రామికులు?
  - 21 శాతం
- జూన్ 2008 నాటికి రిజర్వ్ బ్యాంకు వద్ద ఉన్న విదేశీమారక ద్రవ్య నిల్వలు?
  - 306 బిలియన్ డాలర్లు